

**ఇందిరమ్మ ఇండ్లు**

## పేదలకు వరం

- కౌన్సిలర్ గౌహర్ జబీన్ మజహర్

3 లో..

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

శుక్రవారం 10-7-2026 www.prajajyothinews.com పేజీలు : 8



# వరి సాగయ్యేనా?

**నల్గొండ, జూలై 9 :** వరిసాగుపై రైతులు సందిగ్ధంలో ఉన్నారు. జూన్ నెలలో వర్షాలు లేక రైతన్నలకు నిరాశే మిగిలింది. కొందరు రైతులు పత్తిగింజలు వేసినా సరిగ్గా మొలకెత్తకుండా నష్టం వాటిల్లింది. కొద్దిపాటి వర్షాలు కురవడంతో రైతుల్లో ఆశలు చిగురించాయి. కానీ సరైన మోతాదులో వర్షాలు లేక ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికే కనీసం 50శాతం విత్తనాలు వేయడం కూడా పూర్తి కావాల్సింది. కానీ వర్షం కురవకనే పనులు ముందుకు సాగడం లేదని రైతులు పేర్కొంటున్నారు. మరో పక్క ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు కురవవని ప్రభుత్వం పేర్కొంటుండడంతో ఎం చేయాలో తెలియని పరిస్థితుల్లో రైతులు ఉన్నారు. కొందరు రైతులు జూన్ నెల గడిచిపోయినా ఇప్పటి వరకు నారు మడులు వేయలేదు. వేదామా వద్దా అనే సందిగ్ధంలో ఉన్నట్లు తెలుస్తోంది. మండలంలో ఇప్పటి వరకు 20నుంచి 60శాతం వర్షపాతమే నమోదైంది. రైతులు పత్తి విత్తనాలు మినహా ఇతర పంటలు వేసుకోలేదు. ఇప్పటివరకు రైతులు పత్తి, ఇతర విత్తనాలు వేశారు. జూలై మొదటి వారం వరకు పత్తి విత్తుకోవడం పూర్తి అయ్యింది. ప్రస్తుతం వరినాట్లు వేసుకోవడం ఎక్కువ ఉంటుంది. దీర్ఘకాలిక వరి రకం ఈనెల మొదటి వారం వరకు పూర్తి కావాల్సి ఉంటుంది చెరువుల్లో నీరు చేరకపోవడంతో సుమారు 80నుంచి 90శాతం మంది రైతులు ఇంకా నారుమడి వేయలేదు. బోరున్న రైతులు నారుమళ్లు సిద్ధం చేసుకున్నారు. మిగితా రైతులు ఈ నెలలో కురిసే వర్షాలపైన ఆధారపడ్డారు. ఈ నెలలో వర్షాలు లేకపోతే వరిసాగు కష్టమేనని రైతులు వాపోతున్నారు. బోర్ల కింద వరిపంట వేయాలన్నా ఆచితూచి అడుగువేస్తున్నారు.

**- ఇప్పటి వరకు ఆశించిన స్థాయిలో కురవని వర్షం - జూలై నెలపైనే అన్నదాతల ఆశలు - వరి నారు మడులపై సందిగ్ధంలో రైతులు**



## డిఎస్ఆర్ గ్రూపులో నూతన విత్తనాల ఆవిష్కరణ

- రైతుల ఆర్థిక అభివృద్ధి డి ఎస్ ఆర్ గ్రూప్ ధ్యేయం
- డిఎస్ఆర్ గ్రూప్ ఎండి డాక్టర్ తాళ్లపాటి సుధాకర్

# పంట భూములలో వ్యవసాయ శాస్త్రవేత్తల పర్యటన

**పెన్‌పహాడ్, జూలై 9(ప్రజాజ్యోతి):** మండలంలోని పలు గ్రామాలలో వ్యవసాయ పరిశోధన స్థానం (కంపాసాగర్), తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం (హుజూర్ నగర్) శాస్త్రవేత్తలు గురువారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో రైతుల పంట పొలాలను పరిశీలించి,.



# తూముల సురేష్ రావు కు ఘనసన్మానం



పెన్‌పహాడ్ మండలం జులై 9 (ప్రజా జ్యోతి): కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడిగా రెండోసారి ఎన్నికైన తూముల సురేష్ రావును నాగులపహాడ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఆయన నివాసంలో గురువారం ఘనంగా సన్మానించారు. సురేష్ రావుకు శాలువా కప్పి, పూలమాలలతో అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు నారాయణ కృష్ణారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు ఒగ్గ దేవయ్య మాట్లాడుతూ.. సురేష్ రావు నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతూ, పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ఆయన పదవిలో ఉంటే పార్టీ శ్రేణులకు కొండంత అండగా ఉంటుందని హర్షం వ్యక్తం చేశారు. సన్మానం అనంతరం, ఈనెల 12వ తేదీన నాగులపహాడ్ గ్రామంలో పునఃప్రారంభించనున్న సత్తెమ్మ తల్లి ఆలయ మహోత్సవానికి రావాల్సిందిగా సురేష్ రావును నాయకులు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ మేరకు ఆలయ పునఃప్రారంభోత్సవ ఆహ్వాన పత్రికను ఆయనకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మీసాల సోమయ్య, గ్రామానికి చెందిన ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ పిల్లలకు ఏకరూప దుస్తుల పంపిణీ



పెన్‌పహాడ్, జులై 9(ప్రజా జ్యోతి): మండల పరిధిలోని నాగులపహాడ్ గ్రామంలో గురువారం అంగన్‌వాడీ పిల్లలకు ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. స్థానిక అంగన్‌వాడీ టీచర్ నారాయణ లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకకు మండల విద్యాధికారి నకిరేకంటి రవి, ఐసీడీఎస్ సూపర్వైజర్ సరిత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు పిల్లలకు దుస్తులను పంపిణీ చేసి మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులకు పౌష్టికాహారంతో పాటు నాణ్యమైన విద్యాబోధన అందుతోందని, ప్రభుత్వాలు కల్పిస్తున్న ఈ సదుపాయాలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. యూనిఫాం ధరించడం వల్ల పిల్లల్లో సమానత్వ భావం పెంపొందుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి శ్రవణ్, సిఆర్పి సైదయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నారాయణ కృష్ణారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు ఒగ్గ దేవయ్య, గ్రామ పెద్దలు, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును కాపాడుకోండి



హాలియా, జులై 9(ప్రజా జ్యోతి) : సాగర్ నియోజకవర్గంలోని ప్రతి ఒక్క ఓటరు తప్పనిసరిగా తమ ఎస్ ఐ ఆర్ ఫారం నింపి ఓటు హక్కును కాపాడుకోవాలని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం హాలియా పట్టణంలోని నివాసంలో ఎన్నికల సిబ్బంది బిఎల్ఓ కి తమ ఎస్ ఐ ఆర్ ఫారం ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి ఎల్ వో లు ఇంటింటికి వచ్చి ఇచ్చే ఫారంలను పూర్తి చేసి వెంటనే వారికి అందజేయాలని కోరారు. జులై 24 వ తేదీ లోపు అందజేయాలని సూచించారు. లేనట్లయితే ఓటరు జాబితా నుండి పేరు తొలగిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. బిఎల్వో లు అందుబాటులో లేకపోతే ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ తరపున నియమించిన ఏజెంట్ల ద్వారా ఫారం ను పొంది నింపే విధానం తెలుసుకోవచ్చని సూచించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు అందుబాటులో ఉండి సహాయం చేయాలని స్పష్టం చేశారు.

# ఎన్యూమరేషన్ ఫారాలను వెంటనే సమర్పించాలి : తహసీల్దార్ వీరబాయి

- బీఎల్‌వోలకు అందజేయకపోతే ఓటరు జాబితాలో సమస్యలు
- చౌటుప్పల్ మండలంలో యాభై శాతం డిజిటలైజేషన్ పూర్తి



చౌటుప్పల్, జులై 9 ( ప్రజా జ్యోతి ) : ప్రత్యేక ఓటరు జాబితా (ఎస్ఐఆర్) సవరణలో భాగంగా నింపిన ఎన్యూమరేషన్ ఫారాలను సంబంధిత బూత్ స్థాయి అధికారులకు (బీఎల్‌వో) వెంటనే అందజేయాలని చౌటుప్పల్ తహసీల్దార్ వీరబాయి ఒక ప్రకటనలో కోరారు. మండలంలో ఇప్పటివరకు 50 శాతం ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తయిందన్నారు. నిర్ణీత గడువులోగా ఫారాలు తిరిగి సమర్పించని వారి పేర్ల నమోదులో ఓటరు జాబితాలో సాంకేతిక ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని తెలిపారు. మండల పరిధిలోని ప్రతి ఓటరు బాధ్యతగా సకాలంలో తమ ఫారాలను బీఎల్‌వోలకు అందజేసి, ఎస్ఐఆర్ సవరణ ప్రక్రియ విజయవంతానికి సహకరించాలని తహసీల్దార్ విజ్ఞప్తి చేశారు.

# డిఎస్ఆర్ గ్రూపులో నూతన విత్తనాల ఆవిష్కరణ

- రైతుల ఆర్థిక అభివృద్ధి డి ఎస్ ఆర్ గ్రూప్ ధ్యేయం -డి ఎస్ ఆర్ గ్రూప్ ఎండి డాక్టర్ తాళ్లపాటి సుధాకర్



చందూరు జులై 9 (ప్రజా జ్యోతి): మనదేశంలో వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్న రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడం డి ఎస్ ఆర్ గ్రూపు ధ్యేయం అని ఆ గ్రూప్ ఎండి డాక్టర్ తాళ్లపాటి సుధాకర్ అన్నారు. డి ఎస్ ఆర్ గ్రూపు లో 4 డివిజన్లు ఉండగా అందులో మిలానో సీడ్స్ అను డివిజన్ నుండి నూతన మొక్కజొన్న విత్తనము స్మార్ట్ ఎం ఎస్ 7009 అను విత్తనం హైదరాబాద్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిలానో సీడ్స్ లో స్మార్ట్ ఎంఎస్7009 అను విత్తనం రైతులకు అధిక దిగుబడి నిస్తూ ఈ ఖరీఫ్ మరియు రబీలో కూడా వేయవచ్చని ముఖ్యంగా తెలంగాణలో వర్షాధార పంటలు ఎక్కువగా వేస్తారు. నీరు తక్కువ ఉండటం వల్ల ఇలాంటి ఆరుతడి పంటలను వేసి రైతులు అధిక లాభం పొందే విధంగా వ్యవసాయం చేయాలంటూ ఆయన సూచించారు. మొక్కజొన్న యొక్క పంట కాల పరిమితి 115 రోజుల నుండి 140 రోజులు మాత్రమే ఉంటుంది. కేవలం 140 రోజుల లోపు మాత్రమే అధిక లాభం పొందే అవకాశం ఉన్న పంటగా ఆయన సూచించారు. రైతులకు డి ఎస్ ఆర్ గ్రూపులో పత్తి మరియు వరి కి కూడా తక్కువ రేటుతో మందులు లభిస్తాయని ఆయన సూచించారు. కార్యక్రమానికి పాల్గొన్న మార్కెటింగ్ జనరల్ మేనేజర్ అనిల్. ఏ ఎస్ ఎం జలంధర్ మరియు రైతులు డి ఎస్ ఆర్ గ్రూప్ ఎంప్లాయిస్ తదితరులు పాల్గొన్నారు.

# పంట భూములలో వ్యవసాయ శాస్త్రవేత్తల పర్యటన



పెన్‌పహాడ్, జులై 9(ప్రజాజ్యోతి): మండలంలోని పలు గ్రామాలలో వ్యవసాయ పరిశోధన స్థానం (కంపాసాగర్), తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం (హుజూర్ నగర్) శాస్త్రవేత్తలు గురువారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో రైతుల పంట పొలాలను పరిశీలించి, ప్రస్తుతం చేపట్టాల్సిన వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా వరి నారుమడులను పరిశీలించి, పోషక లోపాలు ఉన్న చోట తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. నారుమడుల్లో గడ్డి, తుంగ జాతి కలుపు మొక్కలు పెరిగిన చోట నివారణకు వాడాల్సిన సరైన కలుపు మందుల గురించి తెలిపారు. పెన్‌పహాడ్ మండలంలో పత్తి, కంది, వరి మరియు కూరగాయల పంటలను శాస్త్రవేత్తలు క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు పత్తి పంటలో అధికమవుతున్న చీడపీడలను సమూలంగా నిర్మూలించేందుకు వాడాల్సిన పురుగు మందులు, వాటి వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కంపాసాగర్ వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కే.పరిమళ, హుజూర్ నగర్ తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ కే. చంద్రశేఖర్, శాస్త్రవేత్త సంధ్యారాణి, పెన్‌పహాడ్ మండల వ్యవసాయ అధికారి బి. అనిల్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి ప్రియాంక స్థానిక రైతులు పాల్గొన్నారు.

# నడిగూడెం పోలీస్ స్టేషన్‌కు తొలి మహిళా

ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన తేజస్విని




నడిగూడెం, జులై 9 ,ప్రజా జ్యోతి: నడిగూడెం మండల నూతన ఎస్ఐగా తేజస్విని గురువారం బాధ్యతలు స్వీకరించారు. 2024 బ్యాచ్‌కు చెందిన తేజస్విని 32 ఏళ్ల నడిగూడెం పోలీస్ స్టేషన్ చరిత్రలో తొలిసారిగా మహిళా అధికారిణి ఎస్‌హెచ్ఓగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా తేజస్విని మాట్లాడుతూ.. తొలి పోస్టింగ్‌నే నడిగూడెం వంటి పోలీస్ స్టేషన్‌లో ఇవ్వడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. తనపై నమ్మకం ఉంచి పోలీస్ స్టేషన్ బాధ్యతలను అప్పగించిన జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతిభద్రతల పరిరక్షణకు అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు. మహిళల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తానని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఒక్కరి సమస్యను బాధ్యతతో విని చట్టపరంగా పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. మండలవ్యాప్తంగా సీసీ కెమెరాల ఏర్పాటును ప్రోత్సహించడంతో పాటు ఇప్పటికే ఉన్న కెమెరాల సర్వైలెన్స్‌ను మరింత పటిష్ఠం చేస్తామని చెప్పారు. సమర్థవంతమైన పోలీసింగ్ అందించేందుకు కృషి చేస్తానని తేజస్విని తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని తెలిపారు. మాదక ద్రవ్యాలపై నిరంతర నిఘా ఉంటుందని తెలిపారు.

## నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన బి. లచ్చిరెడ్డి




**మోతె జులై 9 (ప్రజాజ్యోతి):** నూతన ఎస్సైగా మోతె పోలీస్ స్టేషన్‌లో బి.లచ్చిరెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చట్టాన్ని కాపాడడమే ప్రధాన ధ్యేయంగా పనిచేస్తానని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సత్వరమే స్పందించి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. ప్రజలకు మరింత చేరువగా ఉంటూ, శాంతి భద్రతల పరిరక్షణకు అందరితో కలిసి పనిచేస్తానని తెలిపారు.

## కేజీబీవీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపిడివో..

**బయ్యారం,,జులై 9. ప్రజాజ్యోతి**

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం జగ్గుతండా పంచాయతీలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాన్ని ఎంపిడివో దీపిక ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని ప్రతి తరగతి గదిని సందర్శించి విద్యార్థినులతో ఆప్యాయంగా ముచ్చటించారు. చదువుపైనే పూర్తి దృష్టి సారించాలని, ఉన్నత విద్యతోనే జీవితంలో మంచి అవకాశాలు లభిస్తాయని విద్యార్థినులకు సూచించారు. చదువులో మెళకువలు, లక్ష్య సాధనకు అవసరమైన అంశాలను తెలియజేసి విద్యార్థినుల్లో ఉత్సాహం నింపారు. తనిఖీలో భాగంగా పాఠశాలలో అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి ఆహార నాణ్యత, పరిశుభ్రతపై ఆరా తీశారు. విద్యార్థినులకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని సౌకర్యాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొల్లి జయంతి వెంకట కృష్ణ, కేజీబీవీ పాఠశాల టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఎలాంటి పర్మిషన్ లేని ఫంక్షన్ హాల్...

**కురవి,జూలై ,09,(ప్రజాజ్యోతి)**

కురవి మండల కేంద్రంలో పేరుకే మేజర్ పంచాయతీ చిన్న పని చేయ్యాలన్న అధికారులు తమకు అనుకులంగా ఉంటేనే చేస్తారనే విమర్శలు అనేకం వెళ్ళువెత్తుతున్నాయి. ఇక్కడ నూతన ఇండ్లకు అనుమతులు ఉండవ్. కొందరు వార్డు సభ్యులు అనుమతులు ఎవరికి రికమండ్ చేస్తే వారికే అక్రమ అనుమతులు వారు ఎవరికి చేపుతే వారికి ఇవ్వాలి వద్దంటే ఇచ్చేది లేదు. ఇటీవల నిర్మించిన ఒక పంక్షన్ హాల్ కు నిర్మణా అనుమతులు లేవు. అప్పుడు ఆ కాలనీ వాసులు ఫిర్యాదు చేస్తే పంచాయతీ అధికారులు సీజ్ చేశారు. మళ్ళీ ఇప్పుడు ఆ ఫంక్షన్ హాల్ కు అనుమతులు పార్కింగ్ ఎలాంటివి లేకున్న ఓ వార్డు సభ్యుడి కనుసన్నలలో ఫంక్షన్ హాల్ నడుస్తుంది. ఇష్టారాజ్యంగా నడుపుతు ఫ్యామిలీ వున్న కాలనీలో డిజె సౌండ్ లతో అంతరాయం కలిగిస్తున్న ఈ ఫంక్షన్ హాల్ ని మూసివేయాలని కాలనీవాసులు కోరుకుంటున్నారు. కాలనివాసుల ఫిర్యాదు చేసిన పంచాయతి అధికారులకు కనుపడుట లేదా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. స్వయంగా ఆ కాలనీ వాసులు లిఖితపూర్వకంగా ఫిర్యాదు రాసి ఇచ్చిన పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని ఆ కాలని వాసులు తెలుపుతున్నారు. కేవలం నోటీసులు జారీ చేస్తు ఫిర్యాదులపైకి పంచాయతీ అధికారులు దురుసుగా ప్రవర్తిస్తున్నారు. ఆ పంక్షన్ హాల్ లో పంచాయతీ సిబ్బంది సైతం పనులు చేయడం అనేక అనుమానాలకు తావిస్తుంది. గ్రామ అధికారులకు మండల అధికారులు సైతం అనుమానాలు వ్యక్తి మవుతున్నాయి. కురవి మండల కేంద్ర పరిధిలో ఎలాంటి పర్మిషన్ లేకుండ శ్రీ వీరభద్ర ఫంక్షన్ హాల్ కమర్షియల్ గా మార్చారు. వీరభద్ర ఫంక్షన్ హాల్ ఆ కాలని వాసుకు కంటిమీద నిద్ర లేకుండా రాత్రి వేళలో తాగుబోతులకు అడ్డగా, మధ్యాహ్నం టైంలో హాల్ కిరాయిలకు ఇవ్వడం వల్ల బజారులో నడవడా నికి కనీస స్థలం లేకుండా వాహనాలు రోడ్డుపై పెట్టడం వల్ల ఇంట్లో నుంచి వచ్చే మహిళలు బయటకు రావాలంటే భయాందోళనకు గురవుతున్నారు. ఫంక్షనల్ హాల్ కు వచ్చిన వారు తాగు వచ్చి వాహనములు తీయరాదు అంటే ఇంటి పై దౌర్జన్యం గా వచ్చి తిట్టడం జరిగుతుంది. గతంలో ఈ ఫంక్షన్ హాలు పై కలెక్టర్ ఫిర్యాదు చేసిన్నారు. పత్రాలు కొరివి గ్రామపంచాయతీ కార్యదర్శి ఇచ్చిన పట్టించుకోవడం లేదని కాలని వాసులు తెలుపుతున్నారు. కార్యదర్శి రెండు నోటీసులు జారీ చేసి హాలును సీజ్ చేయకుండా వదిలే శారు. గ్రామపంచాయతీ సెక్ర టరీ చేతివాటం ఎంత ముట్టినయని స్థానికులు అనుకుంటున్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు పేదలకు వరం

**- కౌన్సిలర్ గౌహర్ జబీన్ మజహర్**

**హాలియా,జూలై9(ప్రజా జ్యోతి):**

ఇందిరమ్మ ఇండ్ల పథకం పేదలకు వరము లాంటిదని హాలియా మున్సిపల్ ఎనమిదవ వార్డు కౌన్సిలర్ గౌహార్ జబీన్ మజహర్ అన్నారు. గురువారం పట్టణములోని స్థానిక వార్డులో లబ్ధిదారు చెన్నోజు పారిజాత కు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల పత్రాన్ని అందజేసి ఇంటి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత బీఆర్ యస్ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉండి ఒక్క ఇళ్లు ఇవ్వలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి పేదవాడి సొంతింటి కలను నెరవేర్చాలనే ప్రభుత్వ లక్ష్యంతో ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి, చైర్మన్ చింతల చంద్రారెడ్డి సహకారంతో ఇళ్ళు లేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో వార్డ్ ఇంచార్జ్ చిలుముల వెంకయ్య,డిసిసి సహాయ కార్యదర్శి పోదిల కృష్ణ, నియోజకవర్గ ఎస్టీ సెల్



అధ్యక్షుడు పాండు నాయక్,టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నేర్మటి వెంకట్ రెడ్డి,ఐ ఎన్టియూ సి అధ్యక్షుడు షేక్ అన్వరుద్దీన్,ముత్యాల జానయ్య, చిమట పుల్లయ్య,ముత్యాలరావు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### సిల్క్ సహకార సంఘం అధ్యక్షురాలిగా

## ఎన్నికైన గోలి పద్మకు ఎమ్మెల్యే వేముల వీరేశం సత్కారం

**నకిరేకల్, జూలై 9: ప్రజా జ్యోతి :**


నఏకిరేకల్ పట్టణానికి చెందిన శ్రీమతి గోలి పద్మ సిల్క్ సహకార సంఘం అధ్యక్షురాలిగా ఎన్నికైన సందర్భంగా ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం ఆమెను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సహకార సంఘ అభివృద్ధితో పాటు సభ్యుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. నూతన బాధ్యతలను విజయవంతంగా నిర్వహించి సంఘానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సహకార సంఘ



సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని గోలి పద్మకు శుభాకాంక్షలు తెలిపారు.

# పని పట్ల గౌరవమే “విజయానికి తొలి మెట్టు”

**భూదాన్ పోచంపల్లి, జూలై 09 (ప్రజాజ్యోతి):** మనిషి జీవితాన్ని మార్చేది అదృష్టం కాదు... అతను చేసే పనిపట్ల ఉన్న గౌరవం, అంకితభావం. ఈ ప్రపంచంలో ఏ పని చిన్నది కాదు. రైతు పండించే అన్నం నుంచి శాస్త్రవేత్త చేసే పరిశోధన వరకు ప్రతి పనికీ సమాజ నిర్మాణంలో ప్రత్యేకమైన స్థానం ఉంది. పనిని చిన్నచూపు చూడడం అంటే మన శ్రమను, మన వ్యక్తిత్వాన్ని తక్కువ చేయడమే. చాలామంది




విజయాన్ని మాత్రమే చూస్తారు. కానీ ఆ విజయం వెనుక ఉన్న కష్టం, క్రమశిక్షణ, నిద్రలేని రాత్రులు, ఎన్నో త్యాగాలు కనిపించవు. తమ పనిని గౌరవించిన వారే చరిత్రలో నిలిచారు. వారు చేసే ప్రతి పనిని బాధ్యతగా భావించి, నిజాయితీతో, నాణ్యతతో పూర్తి చేశారు. అందుకే విజయం వారిని వెతుక్కుంటూ వచ్చింది. పని అంటే కేవలం జీవనోపాధి కాదు. అది మన వ్యక్తిత్వానికి అద్దం, మన విలువలకు నిదర్శనం. మనం చేసే పనిని ప్రేమిస్తే, దానిని గౌరవిస్తే, ప్రతి రోజు కొత్త పాఠాన్ని నేర్చుకుంటాం. ప్రతి సవాలు మనల్ని మరింత బలంగా తీర్చిదిద్దుతుంది. సమాజంలో గౌరవం, జీవితంలో విజయం, మనసులో సంతృప్తి---ఈ మూడు కూడా పనిపట్ల ఉన్న నిజమైన గౌరవంతోనే లభిస్తాయి. అందుకే ఏ పని చేసినా హృదయపూర్వకంగా చేయండి. అందుకే మీ బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించండి. విజయం ఆలస్యమైనా తప్పకుండా మీ తలుపు తడుతుంది. “చేసే పనిని గౌరవించండి... అప్పుడే విజయం మీ సొంతమవుతుంది. పనిని ప్రేమించండి, కష్టాన్ని నమ్మండి, విజయం మీ వెంట నడుస్తుంది.” ఆలోచించండి మిత్రమా.

## ఘనంగా ఏబీవీపీ 78 వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**హుజూర్ నగర్ జూలై 09 (ప్రజా జ్యోతి):**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 78వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా గురువారం పట్టణంలో విద్యార్థులు, కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు నవీన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థుల ఐక్యత, క్రమశిక్షణ మరియు దేశ నిర్మాణంలో యువత పాత్ర ఎంతో ముఖ్యమని తెలియజేశారూ. విద్యార్థి శక్తి దేశ శక్తి అనే భావనతో ప్రతి విద్యార్థి సమాజ సేవలో భాగస్వామి కావాలని




పిలుపునిచ్చాను. కార్యక్రమంలో విద్యార్థులు, నాయకులు, కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు.